# ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!





## రైతులు దోపిడీకి గురవుతారు ..

కేసముద్రం : ధరణిని తీసేస్తే రైతులు మళ్లీ దోపిడీకి గురవుతారు. పటేల్, పట్వారీ వ్యవస్థ వచ్చి మళ్లీ భూరికార్డులు తారుమారయ్యే అవకాశం ఉంది. గతంలో ఒకరి పేరు మీద ఉన్న భూమిని మరొకరి పేరున రాసేవారు. అలాంటి దుర్మార్గాలు పోవాలనే సీఎం కేసీఆర్ ధరణిని తీసుకొచ్చి రైతుల భూములకు భద్రత కల్పించాడు. కొనుగోలు, అమ్మకాలు సులువుగా జరుగుతున్నయి. రైతు తన వేలి ముద్ర పెట్టకుండా భూ మార్పిడి జరగడానికి వీలు లేదు. పూర్తి భద్రత ఉంది. కాంగ్రెసోళ్లు తెస్తామంటున్న భూమాత రైతుల పాలిట భూమేతగా మారుతుంది. కాంగ్రెస్ నాయకుల కపట నాటకాలను తిప్పికొట్టాలి.

*– బావ్‌సింగ్, కల్వాల రైతు*

## మళ్లీ పాత పాటే అంటే మేం ఒప్పకోం..



దంతాలపల్లి: కాంగ్రెస్ పార్టీ రెవెన్యూ వ్యవస్థలో మళ్లీ పాత పద్ధతులు తెస్తానంటున్నది. ప్రతిపక్షనేత భట్టి విక్రమార్క మాట్లాడిన మాటలు గట్లనే ఉన్నయ్.. పటేలు, పట్వారీ వ్యవస్థ వస్తే రైతులకు గోస మొదలైనట్లే. పట్టాదారు స్థానంలో తిరిగి అనుభవ దారు, మాన్యందారు కాలమ్‌లు పెట్టడంతో నిజమైన పట్టాదారుకు తిప్పలు తప్పవు. గతంలో భూములపై హక్కులు పొందిన వారికే తిరిగి ఎందుకు పట్టాలు ఇస్తరు. పట్టాలు ఉన్న నిజమైన రైతుల పరిస్థితి ఏం కావాలె. వారికే పట్టాలు ఇస్తామనడం వారి తెలివి తక్కువ తనాన్ని బయటపెడుతున్నది. పటేలు, పట్వారీ వ్యవస్థతో తిరిగి లంచగొండి, దోపిడీ వ్యవస్థ వస్తది. రైతు వ్యతిరేకి కాంగ్రెస్ పార్టీని తరిమి కొడితేనే రాష్ట్రం బాగుపడుతది. ఇప్పుడిప్పుడే రైతులు ప్రశాంతంగా ఉంటున్నరు. ఆ ప్రశాంతతను పోగొట్టేలా కాంగ్రెసోళ్ల మాటలు ఉన్నయ్.

*– తండ రమేశ్ గున్నెపల్లి గ్రామం*




**REAL ESTATE**



★ రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడి పెట్టడం ద్వారా ప్రతిరోజు ఆదాయం పొందే అవకాశం. యాదగిరిగుట్టలో లగ్జరీ సూట్ ప్లాట్స్ కేవలం 26 లక్షలకే లాంచింగ్ ఆఫర్లో కలవు. సంప్ర|| సెల్: 9381128358

NTK-316683

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.

NT-314452

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**For Classified Ads**
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
9182777213
WARANAGAL
9182777556
9182777557
9182777558
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

## కాంగ్రెస్ హయాంలో వ్యవసాయం కష్టం



గార్ల : కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వ్యవసాయ రంగాన్ని అసలే పట్టించుకోలె. రైతులు ఇబ్బందిపడ్డరు. ఇప్పుడు 3 గంటల కరెంటు చాలంటున్నరు. అలా అయితే సగం పొలాలు కరెంట్ లేక ఎండిపోతయి. కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తుంది. ఆ పార్టీ అధికారంలోకొస్తే మళ్లీ కటిక చీకట్లు వస్తయి. వారికి నచ్చినంటే పరిపాలన ఉంటది. ప్రజల బాధలను పట్టించుకోరు.

*– తాళ్లపల్లి రవి రైతు, గార్ల*

## 24 గంటల కరెంటే కావాలి ..



నెల్లికుదురు : ఉమ్మడి పాలనలో కరెంటు కోతలతో అరిగోసపడ్డం. ఏనాడూ కంటినిండా నిద్రపోలె. ఆ కష్టాలు మా కొద్దు. కాంగ్రెస్ మూడు గంటల కరెంట్ ఇస్తే మునుపటి కష్టాలు మళ్లీ చూస్తం. 3 గంటల కరెంట్ పాట పాడుతున్న కాంగ్రెస్ మాకొద్దు. 24 గంటల కరెంట్ ఇచ్చే బీఆర్ఎస్సే కావాలి. మూడు గంటల కరెంట్‌తో పంటలు పండక మునుపటిలా భూములు బీడువారి, రైతు కుటుంబాలు ఆగమైతయి. అప్పుల పాలవుతాం. ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి వస్తుంది. ఇప్పుడు తెలంగాణలో మేము పంటలు మంచి సాగు చేసుకుంటూనం. ఇట్లనే ఉందాం. కష్టాలు తెచ్చే కాంగ్రెస్ మాకొద్దు.

*– కాసం వెంకటేశ్వర్‌రెడ్డి, రైతుబంధు మండల కో ఆర్డినేటర్, రామన్నగూడెం*

## ధైర్యంగ ఉన్నం..



గూడూరు : ధరణితో మా భూములు భద్రంగా ఉన్నయి. ధైర్యంగ బతుకుతున్నం. ధరణి లేకుంటే దళారుల రాజ్యమొస్తది. లంచాలు పెరుగుతయి. ఎవల భూమి ఎవల పేరు మీద ఉన్నదో తెల్వది. ధరణిని బంగాళాఖాతంలో కలుపుతమన్నోళ్లను సంగతి మేమే చూసుకుంటం. వాళ్లనే బంగాళాఖాతం విసిరేస్తం. గతంల పట్వారీ వ్యవస్థతో విసిగిపోయాం. ధరణి వచ్చినంక భూముల కొనుగోళ్లు, అమ్మకాలు సులువైనయి. ఆఫీసుల సుట్టూ రోజుల తరబడి తిరగాల్సిన పని లేదు. క్షణాల్లో భూ మార్పిడి జరిగిపోతున్నది. ధరణిని కాపాడుకుంటం.

*– ఎం రాజారాం, రైతు, చంద్రుగూడెం*

## ధరణితో దర్జాగున్నం..



నెల్లికుదురు: తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణితో ఎలాంటి భూ సమస్యలు లేకుండా దర్జాగా ఉన్నాం. గతంలోని మాన్యువల్ పద్ధతిలో రికార్డులు రాసి, భద్రపరిచేవారు. దీంతో రైతులు అరిగోపడ్డారు. భూమి ఒకరిది..కాస్తులో మరొకరు ఉండేవాళ్లు. దళారుల రాజ్యం నడిచేది. క్షేత్రస్థాయిలో భూమిని ఒకరు సాగు చేస్తే, పట్టా మాత్రం ఇంకొకరి పేరుతో ఉండేంది. దున్నేదొకడైతే భూమి పట్టాలను బ్యాంకుల్లో పెట్టి రుణం తీసుకునేది మరొకరు ఉండేది. ఉన్న భూమి కంటే మాన్యువల్‌గా ఎక్కువ భూమికి పట్టాలు చేసేది. కేసీఆర్ ధరణి పోర్టల్ తెచ్చినంక దళారి వ్యవస్థ పూర్తిగ పోయింది. రైతులు ధైర్యంగా ఉన్నరు.

*– నల్లాని ప్రవీణ్ రావు, మునిగలవీడు*

## 3 గంటల కరెంట్ అసలే సరిపోదు



మహబూబాబాద్ రూరల్ : రైతులకు మూడు గంటల కరెంటు అసలే సరిపోదు. గతంలో రాత్రి కరెంటు ఉండేది. చీకట్లో మోటర్ వేయటానికి చాలాఇబ్బందులు పడ్డాం. సీఎం కేసీఆర్ దయ వల్ల నేడు కరెంట్ బాధలు పోయినవి. ఇప్పుడు ఏ సమస్యా లేదు. ఓట్ల కోసమే కాంగ్రెస్ పార్టీ ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నరు. కేసీఆర్ ఇచ్చిన 24 గంటల విద్యుత్ రైతులకు ఎంతో లాభం. 3 గంటల కరెంట్ అయితే పంటలే పండవు. చాలా మంది సన్న కారు రైతులే ఉన్నరు. పెద్ద మోటర్లు పెట్టడం వారికి ఖర్చుతో కూడుకున్న పని. కేసీఆర్ రైతులకు కరెంట్ కష్టాలు తీర్చిండు.

*–నూనావత్ రాములు, సోమ్లాతండా రైతు*

## 3 గంటల కరెంటుతో ఒక్క మడి కూడా పారదు ..



బయ్యారం : బీఆర్ఎస్ ప్రభుత్వం ఎవుసానికి 24 గంటల కరెంటు, పుష్కలంగా సాగునీళ్లు ఇవ్వడంతో దర్జాగా పంటలు పండించుకుంటున్నం. దిగుబడి మంచిగ వస్తున్నది. రైతు బంధు కూడా ఇవ్వడంతో పంట పెట్టుబడికి రంది తీరింది. ఇప్పుడు ఎన్నికలు వచ్చేసరికి కాంగ్రెసోళ్లు 3 గంటల కరెంటు చాలని అంటున్నరు. వాళ్లకు ఎవుసం గురించి ఏం తెలుసు. మూడు గంటల కరెంటుతో ఒక్క మడి కూడా పారదు. 3 హెచ్‌పీ, 5 హెచ్‌పీ మెటర్లు పెట్టుకోవడమే రైతులకు ఆర్థికంగా భారం. అలాంటిది 10 హెచ్‌పీ మోటర్లు ఎలా పెట్టకుంటారు. లో వోల్టేజీ సమస్యతో తరచూ ట్రాన్స్‌ఫార్మర్లు పేలి రైతులపై భారం పడుతుంది.

*–కలికినేని వీరస్వాములు ( రైతు, ఇర్సులాపురం)*

## ధరణి పోతే దళారుల దందే..



బయ్యారం : రైతుల భూహక్కుల కోసం తీసుకొచ్చిన ధరణి పోతే దళారుల దందా తప్పదు. కాంగ్రెస్ వాళ్లు అందుకే ధరణిని తీసేస్తమని చెబుతున్నరు. గతంలో భూమికి సంబంధిచి ఏ పని కావాలన్నా దళారులను ఆశ్రయించి లంచం ముట్టజెప్పాల్సి వచ్చేది. రికార్డుల్లో ఒకరి భూమిని మరొకరి పేరు మీద రాసేవారు. తెలంగాణలో ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదు. భూముల పట్టా పాస్ పుస్తకాలు పక్కాగా ఉన్నాయి. భూయజమానికి తెల్వకుండా పేరు మార్పు జరిగే అవకాశం లేదు. వారసత్వంగా, విక్రయించినా మీ సేవలో దరఖాస్తు చేసుకుంటే ఒక్క రోజులో మార్పిడి జరుగుతుంది. కాంగ్రెస్ పార్టీ ధరణిని తీసేస్తే రైతుల భూములు తారుమారవుతాయి.

*– ఎనుగుల ఐలయ్య ( ఆత్మ కమిటీ జిల్లా సభ్యుడు, బయ్యారం )*